14/1/57

GOLKONDA PATRIKA
HYDERABAD-Dn.

చందా వివరాలు:
సంవత్సరమునకు రు. 26-0-0
అర్ధ „ 13-0-0
మూడుమాసాలకు 6-12-0

సంపుటము 10
సంచిక 14
పేజీలు 6
విడిపత్రిక 0-1-0

హైద్రాబాద్ 14-1-1957 సోమవారము

తెలంగాణా జాతీయదిన పత్రిక

Estd. 1925 Reg. H.45

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

101216

దేశసంపదను పెంపొందించడానికి భారీ పరిశ్రమ అవసరం

హైద్రాబాద్ రేడియో వారోత్సవాలు

హెచ్. ఎం. పటేల్ ప్రారంభోత్సవం

హైద్రాబాదు, జన 13

రాష్ట్ర హోం మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి నేటి ఉదయం ఆలిండియా రేడియో హైద్రాబాదు కేంద్రం యేర్పాటుచేస్తున్న రేడియో వారోత్సవానికి ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ హాలులో ప్రారంభోత్సవము చేశారు-

ఈ రేడియో వారోత్సవాలలో భాగమైన పిల్లల విశేష కార్యక్రమానికిగూడా వారే ప్రారంభోత్సవం చేయించబడినది-

ఈ వారోత్సవానికి ప్రారంభోత్సవము చేస్తూ శ్రీ గోపాలరెడ్డిగారు ఇట్టిని యేర్పాటుచేయడంలో ఉద్దేశం రేడియో కార్యక్రమాల యొక్క ప్రభావంలోకి తేవడమేనని, 1954లో ఈ వారోత్సవాలు ప్రారంభించబడినాయని అన్నారు. మొదటి రోజులపాటు రేడియో ఉత్సవం జరుపబడినదని తెలిపినారు- "ఇట్టి కార్యక్రమాలు శ్రోతల యొక్కవుగా ఆకర్షిస్తున్నాయి- రేడియో సెట్లు ఉపయోగం వృద్ధి చేయడానికిగూడా నిస్సందేహంగా తోడ్పడుతున్నాయి- 1956 ఫిబ్రవరిలో రెండవసారి రేడియో ఉత్సవాలు నిర్వహించబడినవి- ఇది మూడవ తడవ. ఇప్పుడు దేశంలో 26 ఎ- ఐ- ఆర్- బ్రాడ్ కాస్టింగ్ స్టేషనులు పనిచేస్తున్నాయి- 1954 లో యివ్వబడిన రేడియో లైసెన్సుల సంఖ్య 917497 అయితే గత సంవత్సరం యివ్వబడిన లైసెన్సుల సంఖ్య 1187563 వీనిని బట్టి ఐ- ఐ- ఆర్- గణిస్తున్న ప్రాముఖ్యాన్ని గ్రహించవచ్చును. మూడు నెలలు లేక అంతకు యెక్కువ జనాభాగల ప్రతి గ్రామంలో కమ్యూనిటీ రేడియో సెట్టును ప్రభుత్వం నమకూరుస్తున్నది- ప్రోగ్రాములు ఆకర్షణంగా సమర్థవంతముగా ఉండేలా చేయబడుతున్నాయి" అని తెలిపారు వీరు-

జాతీయ కార్యక్రమాలనుగూడా ఏ- ఐ- ఆర్- నిర్వహిస్తున్నది- ఈ అన్నింటివల్ల ఏ- ఐ- ఆర్- దేశ సాంస్కృతిక ఐక్యత నిష్ఠం చేయడానికి దోహద మిస్తున్నదని చెప్పవచ్చును- గ్రామస్థుల విషయము గూడా ఏ- ఐ- ఆర్- చాలా అభివృద్ధి కనపరచినది— యిని సోత్సాహంతో ఈ మధ్య పూనాలో కమ్యూనిటీ ఎడుకేషన్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ ప్రారంభించబడినది- పంచవర్ష ప్రణాళికనుగూర్చి రేడియో ద్వారా డ్రామాలు, పాటలవల్ల ప్రజలకు తెలియచేయడానికి ప్రయత్నము జరుగుతున్నది-

FOR
FIRST CLASS DRY CLEANING
Remember
Fashions
ELECTRIC
DRY-CLEANERS

ACCURATE
DISPENSING
at
GANESH
MEDICAL HALL
Sultan Bazar Hyderabad
(PHONE: 5440)

ఉపాధ్యాయుల ఉపవాస దీక్ష

న్యూఢిల్లీ, జనవరి 13

ఢిల్లీలో నిన్న 15 వందల ఉపాధ్యాయులు తమ డిమాండ్ల ప్రదర్శన పూర్తి చేయనందున నిరశన దీక్షను పూనారు. సాయంత్రం జరిగిన సమావేశంలో వీరు తమ భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించడానికి చర్యా సమితికి అధికార మిచ్చారు.

—

బడ్రుకావాణిజ్య కళాశాల సహకార భవనం సాంఘిక సంక్షేమ సహకార శాఖలమంత్రి శ్రీ. సంజీవయ్య అధ్యక్షతన 16వ తేదీ సాయంత్రం 3 గంటలకు జరుగబడుదు-

ఇండియా పాకిస్థాన్ మధ్య వాణిజ్య ఒప్పందం

దీర్ఘకాలప్రాతిపదికపై చేసుకొనడానికి త్వరలో చర్చలు

కొత్తఢిల్లీ, జనవరి 13

దీర్ఘకాల ప్రాతిపదికపై క్రొత్త వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకొనేందుకు బుధవారం కొత్తఢిల్లీలో ఇండియా పాకిస్థాన్ల మధ్య సంప్రదింపులు ప్రారంభమవుతున్నాయి- కూర్చుకొనిస్థాన్ మరియు భారత దేశంయొక్క సరిహద్దు వ్యాపారాన్ని సుకరం చేయుటకై పూర్వపు ఒప్పందాల నడలింపుకు భారతదేశం కోరుకుందని తెలుస్తున్నది-

ఈమధ్య పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంతో సరిహద్దు వ్యాపారంలో ఎదుర్కొనవలసి వస్తున్న ఇబ్బందుల గూర్చి కేంద్రవాణిజ్య పరిశ్రమల మంత్రి కోయంకరంగారు చర్చించారు-

ఒడ-బడికను హద్దుకొనడానికి జరిగే సంప్రదింపులలో భారత ప్రతినిధివర్గానికి వాణిజ్యపరిశ్రమలమంత్రి మొరార్జీదేశాయి మార్గదర్శకత్వం వహిస్తారు-

—

ఇండియాకు బంకర్ ప్రయాణం

రాయబార పదవీ స్వీకారానికి

వాషింగ్టన్, జన 13

ఇండియాలో రాయబారిగా కొత్తగా నియమితులయిన బంకర్ తన సూత్రపత్రాలను స్వీకరించడానికి గాను జనవరి 20వ తేదీన ఓడలో బయలుదేరుతారు. బంకర్ ఇంతకు ముందు అమెరికా జాతీయ రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షులుగా పని చేశారు.

ప్రస్తుతం కెంటకీనుంచి అమెరికా సెనేటర్‌గా ఎన్నికయిన జాన్ షెర్మన్ కూపర్ గత ఆగస్టు మాసంలో రాజీనామా ఇచ్చిన కారణంగా ఏర్పడిన ఖాళీకి బంకర్‌ను భర్తీ చేస్తారు.

ఇకను భారత రాజధానికి ఫిబ్రవరి 4వ తేదీనాటికి చేరుతారని వైట్ హౌస్ శాఖ ప్రకటించింది.

—

అస్పృశ్యత

కులమత తత్వాలు

నిర్మూలన అవశ్యకమని గవర్నర్ శ్రీ ప్రకాశ

అహ్మదాబాద్, జన 13

అస్పృశ్యతను పూర్తిగా నివారించి సాంఘిక సమానత్వాన్ని నెలకొల్పవలసినదిగా బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ నిన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు-

అస్పృశ్యతా నివారణ యొక్క మూడవ శిక్షణ శిబిరానికి గవర్నర్ ప్రకాశ ప్రారంభోత్సవము చేస్తూ మహాత్మాగాంధీ ప్రారంభించిన యీ పనిని పూర్తిచేయాలని హరిజనులకు సమాన సౌకర్యాల కల్గించాలని కోరారు- హరిజనులు యెదుర్కొంటున్న వివిధ సమస్యల ప్రస్తావిస్తూ సంఘములో అణగిపోయిన ప్రజల సమోద్ధరణకు జాతీయ జాతీయతపై పూనుకొన్న వ్యక్తి మహాత్ముడని తమ జీవితాన్ని యుంచుకో ధారపోశాడని నగరంనుండి అస్పృశ్యత కులతత్వాలు, మత తత్వాలు నశించవలసిన మనం, మన దేశం బాగుపడగలదని అన్నారు వీరు-

చేతి పరిశ్రమలను అభివృద్ధి పరచాలి

అందలివనివారలనుసహకారవ్యవస్థలోనికి తెచ్చుటకుప్రభుత్వం కృషి చేస్తున్నది

చేనేత సప్తాహం సందర్భంగా ముఖ్యమంత్రి సందేశం

హైద్రాబాద్, జన 13

అఖిలభారత చేతివరిశ్రమల సప్తాహం జనవరి 15 నుండి 21 తేదీలలో మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో జరుపబడును- చేతి పరిశ్రమల సప్తాహముయొక్క కార్యక్రమం యీ దిగువ వివరింపబడినది:

జనవరి 15వ తేదీన సాయంత్రం 5 గంటలకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారిచే ప్రారంభోత్సవం-

జనవరి 17వ తేదీన సాయంత్రం 4 గంటలకు సాలార్ జంగ్ మ్యూజియంలో వాణిజ్య పరిశ్రమల కార్యదర్శిగారిచే చేతివరిశ్రమల ప్రదర్శన ప్రారంభోత్సవం.

జనవరి 18వ తేదీన సాయంత్రము 4 గంటలకు జీరా బూట్ పాలిష్ సహకార సంఘంలో వాణిజ్య పరిశ్రమల శాఖ డైరెక్టర్‌గారు వ్రాసిన స్వాగత ప్రారంభోత్సవం చేస్తారు.

జనవరి 19 ఉదయం చేతివరిశ్రమ వస్తువుల ప్రదర్శన మొబైల్ వ్యాన్ ద్వారా.

జనవరి 21న 2 గంటలకు చేతివరిశ్రమల సమావేశం, గ్రామ పరిశ్రమల శిక్షణ కేంద్ర ప్రారంభం. జరుపబడి ప్రదానం.

ముఖ్యమంత్రి సందేశం

చేతివరిశ్రమల సప్తాహానందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఇచ్చినసందేశంలో యిలాఉంది:

"చేతివరిశ్రమలకు జాతీయ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖస్థానం కలదు ప్రసిద్ధిని పొందిన వెలకట్టలేని నాణ్యమైనవరు కులతయాను చేయవలయును- అ. భా. చేతివరిశ్రమలబోర్డువారు యీ విషయంలో గణనీయమైన సేవచేసియున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేతివరిశ్రమలవని వారలను సహకారవ్యవస్థలోనికి తెచ్చుటకు తన వయత్నం చేస్తున్నారు- ఆంధ్రప్రదేశ్ చేతివరిశ్రమలకు పేరుగాంచినది. చేతివరిశ్రమలు దేశపు సాంస్కృతిక అభ్యున్నతికి ప్రజల పరాక్రమములు- వారిని అభివృద్ధి పరచుటకు సకల ప్రయత్నములు చేయవలసియున్నవి. ప్రజానీకం చేతివరిశ్రమల పవిత్రతనుగుర్తించి ఇతోధికపోషణ ఇస్తుందని నా ఆశయము."

గమనిక

'సంక్రాంతి' కారణముగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున రేపటి పత్రిక వెలువడదు.

— మేనేజర్

మంచు తుఫానువల్ల 15 గురి మృతి

కాలిఫోర్నియా, జన 13

సిక్కిం రాజధాని గాంగ్‌టాక్‌కు ఇరవై మైళ్ళ దూరంలోగల గనాటోక్ బజార్‌రోడ్ వద్ద మంచు తుఫాన్‌లో చిక్కుకొని ముగ్గురు యాత్రికులు సన్నెండుమంది కూలీలు మృతిచెందారు. వీరు జీలెప్ నుండి కాలింగ్‌కు వస్తూ ఉండిరి-

రేడియో నిర్వహణ అనధికార సంస్థ చేపట్టాలని పాటిల్

బొంబాయి, జన 13

బొంబాయి పరిషత్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్ అఖిలభారత రేడియో వ్యాపారుల సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ రేడియోను ప్రభుత్వం నిర్వహించరాదని, దానిని ప్రత్యేక అనధికార సంస్థకు అప్పగించాలనీ అన్నారు.

'ప్రభుత్వం ప్రయోజనకరమైన కార్యక్రమ నిర్వహణానికి వాగ్దానం చేసి ఉంది. కాని, దానికై ఎట్టి చర్యలీ్ల కైకొనకపోవడం విచారకరము' అని ఆయనన్నారు.

రేడియోను ఎక్కువ ప్రచారములోనికి తీసుకొనిరావడానికి, కార్యక్రమంలో వినోదానికి ఎక్కువ ప్రాధాన్యము యివ్వాలని ఆయన అన్నారు.

—

శ్రీసాయి ఉపాసనీ సమితి గోదావరిమాతాజీ భక్తబృందలి 14వ తేదీన ఉదయం 6 గంటలనుండి సాయంత్రం 6 గంటలవరకు అఖండ నామసంకీర్తన శ్రీ సూర్యనారాయణ జయంతి సందర్భాన్ని సికిందరాబాదు స్టేషన్ రోడ్‌లోగల దేవీసింగ్ కాంపౌండ్‌లోని శ్రీసాయికుటీర్‌లో జరుపుతుంది

ద్వితీయ ప్రణాళిక కాలంలో ప్రజల కృషి ద్విగుణీకృతంకావాలి

హీరాకుడ్ ప్రాజక్టును ప్రారంభిస్తూ నెహ్రూవిజ్ఞప్తి

హీరాకుడ్, జనవరి 13

ద్వితీయ పంచవర్షప్రణాళికా కాలంలో ప్రజలు తమకృషిని ద్విగుణీకృతం చేయాలని భారత ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ద్వితీయప్రణాళిక దేశసంపదను హెచ్చించడానికి అవసరమైన భారీపరిశ్రమల్ని పెంపొందించి ప్రజలకు ఉద్యోగాన్ని కల్పించగలదని ఆయన అన్నారు.

ప్రధాని నెహ్రూ నేటి సాయంత్రం హీరాకుడ్ ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేయడానికి బస్సులో 7 గేట్లు తెరచుకొని నీరు ప్రవహించినది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను ప్రస్తావించి, ప్రజలు ప్రణాళికలో వ్యవసాయానికి ప్రాధాన్యం యివ్వబడగా, రెండో ప్రణాళికలో భారీ పరిశ్రమలకు ప్రాముఖ్యము యివ్వబడిందన్నారు. ఒక దేశ అభివృద్ధి అది ఉత్పత్తి చేసే విద్యుచ్ఛక్తి, ఉక్కులనుబట్టి నిర్ణయించబడుతుందిగాన ఈ మార్పు అవసరము- అయితే వ్యవసాయం నిర్లక్ష్యం చేయబడదు. తగినంత ఆహారం ఉంటేగాని పరిశ్రమలు నష్టపోతాయనే విషయాన్ని కూడ విస్మరించరాదు.

—

రైఫిల్ శిక్షణ ఆవశ్యకత

గవర్నర్ త్రివేదీ వివరణ

హైద్రాబాదు, జనవరి 13

ఉత్తరపోరాటాన్ని తయారుచేయడానికి దేశంలో రైఫిల్ సంఘాల్ని నెలకొల్పడం చాలఅవసరమని గవర్నర్ త్రివేది నేడు బేగంపేటలోని ఆంధ్రప్రదేశ్‌లోని షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు గెలుపొందినవారికి బహుమతులిస్తూ పందిపెడుతూ అన్నారు.

కేవలం కాల్పులుసాగించడానికి మాత్రమేగాక ఉత్తరపోరాటానికి అవసరమైన కేంద్రీకరణ, మేలుకువ, సహకారభావాల్ని పెంపొందించడమే రైఫిల్ సంఘం ఆశయంకావాలని గవర్నర్ ఉద్బోధించారు- వ్యక్తి, సమాజం, దేశంయొక్క అభివృద్ధికి తోడ్పడేవిధంగా ఆరోగ్యవంతమైనపోటీలు జరగాలని ఆయన అన్నారు.

కార్యదర్శి శ్రీ నల్లానా తన నివేదికలో 150 మంది పోటీలలో పాల్గొన్నారని వెల్లడించారు. రైఫిళ్ళు మందుగుండుసామగ్రికి చాలా ఖర్చవుతున్నదని ఆయనన్నారు. తమకు గ్రాంటుగావచ్చిన 20 వేల రూపాయిలతో రైఫిల్ రేంజినిర్మాణానికి ఒకస్థలాన్ని కొనగోరుతున్నామన్నారు.

—

రిజర్వుబ్యాంక్

ప్రభుత్వంచే కొత్తడైరెక్టర్ల నియామకం

న్యూఢిల్లీ, జన 13

కేంద్రప్రభుత్వం రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా సెంట్రల్ బోర్డుకు జనవరి 15 తేదీనుండి అధికారానికి వచ్చేటట్లు ఈ క్రింది డైరెక్టర్లను నామినేట్ చేసింది.

శ్రీ కస్తూర్భాయి లాల్‌భాయి (అహ్మదాబాద్) బి. ఎం. బిర్లా (కలకత్తా), శ్రీరాం (న్యూఢిల్లీ), సి. ఆర్. శ్రీనివాసన్ (మద్రాసు)

—

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి కాంగ్రెసు

విజయవాడ, జనవరి 13

జ-20-1-1957 ఉదయము 8 గంటలకు విజయవాడ, ఆంధ్రరత్నభవనములో, శ్రీనింబమూరి రాజగోపాలారావుగారి అధ్యక్షతన, ఆంధ్రప్రదేశ్ విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గ సమావేశము జరుగును.

మిగత ప్రాజక్టుల నిర్మాణానికి

హీరాకుడ్ మార్గదర్శి

ప్రాజక్టుప్రారంభోత్సవసందర్భంలో కేంద్రప్లానింగ్ మంత్రి నందావివరణ

హీరాకుడ్, జనవరి 13

దేశంలోని యితర బహుప్రయోజక ప్రాజక్టుల్ని త్వరితంగా, సమర్థవంతంగా, తక్కువఖర్చుతో నిర్మించడానికి హీరాకుడ్ డాం ప్రాజక్టు మార్గదర్శకం కాగలదని కేంద్రప్లానింగ్, పవర్, ఇరిగేషన్ శాఖలమంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా నేడిక్కడ అన్నారు.

హీరాకుడ్ ప్రాజక్టుకు నేడు వర్షానెహ్రూ ప్రారంభోత్సవం చేసినసందర్భంలో ప్రసంగిస్తున్న శ్రీనందా దేశంలోని బహుప్రయోజక ప్రాజక్టులన్నిటిలో హీరాకుడ్ పెద్దదన్నారు.

ఒరిస్సాలోని వరదలనివారణకు హీరాకుడ్ చక్కగాతోడ్పడగలదని ఆశపడన్నారు- డెల్టాలోని 10 లక్షల ఎకరాలభూమి వరదలబారినుండి కాపాడుతుంది.

మొదటిసారిగా ఒరిస్సాకు శాశ్వతమైన నీటి పారుదల సౌకర్యాలు ఈ ప్రాజెక్టుద్వారా లభిస్తాయి- ఈ ప్రాజెక్టు మొత్తము రాష్ట్రంలోని 125 లక్షల ఎకరాలలో 25 లక్షల ఎకరాల భూమిని సేద్యం చేస్తుంది. 2 లక్షల టన్నులకుపైగా పరిమాణం పైరగుతుంది. ఎలక్ట్రిసిటీ కూడ పుష్కలంగా లభిస్తుంది.

71 కోటి రూపాయల వరకూ ఈ ప్రాజెక్టుకు ఖర్చు కాగలదు.

"కొద్ది సంవత్సరాలలో దారిద్ర్యమును జయించి భారతదేశంలో పుష్కళ ఆహార ధాన్యాల్ని కలిగించే ప్రాజెక్టులలో యిది ఒకటి" అని శ్రీ నందా అన్నారు.

—

కేరళ రాష్ట్రంలో నియోజక వర్గాలు

త్రివేంద్రమ్, జన 13

నూతన కేరళ రాష్ట్రంలో పార్లమెంటు మరియు అసెంబ్లీ నియోజక వర్గాలు 116 చేయబడినవి. ఇందు 102 ఏకసభ్య నియోజక వర్గాలు, 11 ద్విసభ్య నియోజక వర్గాలు. ఇందు స్థానిక సంస్థల నియోజకవర్గం చేర్చబడలేదు.

కేరళ రాష్ట్రంనుండి 18 మంది పార్లమెంటుకు 126 మంది రాష్ట్ర శాసనసభకు ఎన్నుకొనబడుతారు.

కృష్ణమీనన్, పాటిల్‌లు

లోకసభకు బొంబాయి నగరంనుండి పోటీ

న్యూఢిల్లీ, జన 13

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ బొంబాయి నగరం ఆంధ్రరాష్ట్రములోని గుజరాత్ మహారాష్ట్ర ప్రాంతాలనుండి లోకసభకు కాంగ్రెస్‌తరపున పోటీచేయు అభ్యర్థుల పేర్లు ప్రకటించినది- రాష్ట్ర శాసనసభకు ఈ ప్రాంతాలు మరియు విదర్భ నాగపూర్‌లనుండి పోటీచేయు కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు గూడా విడుదలచేయబడినవి-

వి. కె. కృష్ణమీనన్ భారత ప్రభుత్వ పోర్టుఫోలియోలేని మంత్రి లోకసభకు బొంబాయినగరము ఉత్తరభాగంనుండి ఎస్. కె. పాటిల్ శాసనసభకు బొంబాయి దక్షిణభాగమునుండి ఐ. ఎన్. టి. యు. సి- అధ్యక్షులు జి. డి- అంబేకర్ మరియు ఎస్. ఎస్- కర్రోల్కర్ బొంబాయి నగర కేంద్రంనుండి నిలబడుతున్నారు-

—

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్

ఆఫ్ ఇండియా హైద్రాబాద్

యూనిట్ డివిజన్ మేనేజర్ కె. ఎస్. రామమూర్తి తమకు అప్పగించిన ఆర్థిక వ్యవస్థలో ఇన్సూరెన్సు అను విషయంపై హైదరాబాదు రోటరీ క్లబ్ సభ్యుల సమావేశములో జనవరి 16వ తేదీ సాయంత్రం 7 గంటలకు ఖైరతాబాద్‌లోని ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్‌లో ప్రసంగిస్తారు.



మా యొక్క సమస్త ఆయుర్వేద ఔషధములు పేటెంటు మందులు, గ్రంథములు- సికింద్రాబాద్ జనరల్ బజార్ యందు గల మా బ్రాంచిలో లభింపగలవు.

నైజాము రాష్ట్రమందు ఏజన్సీలను కోరు వారు మాకువ్రాసినచో తగుసౌకర్యములతో అట్టి ఏర్పాట్లు చేయగలము.

రచయితలలో సామాజిక దృక్పథం ఆవశ్యకత

జిజ్ఞాసాసమితి సమావేశంలో శ్రీ కాళోజీ ఉద్ఘాటన

హైదరాబాదు, జన 12

'సాహిత్యానికి అధునాతన పురాణము అనే శాలువాయాలు లేవు సాహితీ విలువలు కాలాన్ధ్య వచ్చిన పైనని ఆ విలువలు ఏ రచనలో ఉంటే ఆ రచన ఏ కాలానికి చెందినప్పటికీ దానిని ఆధునిక సాహిత్యంగానే పరిగణించాలి. సాహిత్యంలో విషయ ప్రాధాన్యం చాలా ముఖ్యం. దీని సంకరించు కోకూడదు రచయితకు సమాజిక దృక్పథం అత్యావసరం" అని శ్రీ కాళోజీ ఉద్ఘాటించారు.

జిజ్ఞాసాసమితి తరపున ప్రతినెలా జరిగే చర్చా సమావేశం ఈనెల 6 వ తేదీ శ్రీ తుండి జగన్నాథం గారి అధ్యక్షతను జరిగింది 'ఆధునిక తెలుగు సాహిత్యం' అన్న విషయాన్ని గూర్చి చర్చను ప్రారంభిస్తూ శ్రీ కాళోజీ యిలా అన్నారు: 'సాహిత్యంలో విషయ ప్రాధాన్యం చాలా ముఖ్యమైనదే అయినా దానితో పాటు శిల్పం, కల్పన, శైలి [illegible] అవసరం. ఈ మూడింటిలో [illegible] పూర్ణ రచన కొరుతుంది. [illegible] సర్వాంగ సుందరమూ, సర్వతోముఖ పరిపుష్టమూ అయిన రచనలోని [illegible] ప్రత్యేకత్వాలే అసాహిత్యపు [illegible]ను సృష్టిస్తాయి. సామాజిక దృక్పథంతో తీసుకున్న వస్తువుకూ, కల్పనలు చేసుకున్న సంగతులకీ [illegible] చేయగలుగుతాయి. ప్రత్యేకత్వం అనగానే తన సీమ ఈ లోకం నుండి [illegible]టుగా కేవలం ప్రత్యేకంగా [illegible] తత్రూపాలు [illegible] రచన చేయడం కాదు. [illegible] కరించడం వలన మన [illegible] కోల్పోవడం నిజమే. కాని [illegible] తాకా మడిగట్టుక బ్రాయాలు కాదు. ఈ సందర్భంలో విశ్వనాథ వారు వ్రాసిన రామాయణాన్ని [illegible] గురువులు చెళ్ళపిళ్ళ [illegible] విమర్శ లోక్తి [illegible]కి [illegible]నిందే- అయినవారికర్పితికి 'వైశ్యాధ సాత్మ్య నారాయణీయం' అని పేరుంచినారట- అంటే ఆ రామాయణంలో రామ రామ [illegible] విశ్వనాథవారే ప్రత్యంగా ప్రతిబింబించి నారన్న మాట-

ఇలాంటి తమకు తాముగా వ్రాసుకునే రచయిత రచనలలో సామాజిక దృక్పథం ఉండడంలేదు- జీవనక సమస్యలను అర్థం చేసుకొని శిల్పి, కల్పన నమత్కారాలతో [illegible] సాహిత్యాన్ని తయారు చేయడంకోసం స్వీయ రామ ప్రయత్నం నేడు జరుగుతున్నది- [illegible] ప్రతిరంగంలోనూ త్వరితత్వరగా [illegible] జరుగుతున్నట్లే సాహిత్యపు విలువల నిర్ణయంలో కూడా కాలానుగుణమైన మార్పు రావడం సహజం - అటువంటి మార్పును మనమే ప్రోత్సహించాలి" అని ఉద్బోధించారు శ్రీ కాళోజీ.

తర్వాత శ్రీ నారమోళి చర్చా విషయాన్ని ప్రతిపాదిస్తూ సాహిత్యానికి విషయంకన్న శైలే ప్రధానమని అనదనీ, మంచి సాహిత్యమంటే చాలా కాలం నిలిచేది ఒక్కటే కాదనీ, రచయిత ఉద్దేశాన్ని పాఠకులకి వివరించగలిగి ఆదరణకి వచ్చి యెంత త్వరగా వ్యాప్తి చెందితే అంతమత్తు సాహిత్యం అవుతుందన్నారు- ప్రచార సాహిత్యం అనేటప్పుడు పత్రికా సాహిత్యం కంటే గొప్ప రచనలను న్యూనముగా చూడవలసిన అవసరంలేదని అన్నారు.

శ్రీ సుప్రసన్న మాట్లాడుతూ సాహిత్యం సామాజికం కాదనీ, అది వైయక్తికం మాత్రమేననీ సాహిత్యపు విలువ కేవలం రచయిత ప్రతిభవలన మాత్రమే వస్తుందనీ అన్నారు-

తరువాత శ్రీ భాధర్ తనదిగా అన్నారు: "స్థూల దృష్టితో చూసే మనుషులలో మూడు రకాల మనసులు ఉన్నాయి. వీటివల్లకి మనసులను కూడా మూడు రకాలుగా విభజించుకోవచ్చు- ఇందులో ఉత్తమ తరగతికి చెందినవారు రచయితలు. రచయిత భావుకంగా ముందరి శేషాన్ని భావికంగా సామాన్యమానవుడు అందుకోలేక పోతున్నాడు. కనుక తన శేషాన్ని కొంత అర్థంకునేటా సామాన్య మానవులకు తనతో తీసుకపోవలసినవాడు. [illegible] అనదిపైనవి [illegible] ఇంకా [illegible] ఉన్న తరోజున [illegible] చూచి ఆనందన పడనివాడు రచయిత యెలా అవుతాడు? ఏదో ఒక విధంగా మనసులభించిన ఈ అతీత మేధ శక్తిని లోక కల్యాణార్థమే వినియోగించాలి. కాని స్వ సౌఖ్యం కోసం కాదు. తగిన యదేచ్ఛపద్ధతి మంచిదికాదు. సమాజాన్నదిద్దే బాధ్యతలో ఏ కాలములోనైనా రాజకీయాలదే పైచేయి. సాహిత్య ఎప్పుడూ దానికి అండగా మార్పును ఆహ్వానించేటంలోనూ టూ వచ్చింది. కాకపోతే తరోజులలోనూ కీయాలు దుర్గంధ భూయిష్టమై ఉండవచ్చు. దీనిని మార్చి సమాజాన్ని పరిదిద్దే సందేశంఇవ్వవలసిన బాధ్యత కూడా మనపైన ఉన్నది." భావి తరంలో తెలుసుకోవాలనే జిజ్ఞాస వైక్యం నశిస్తున్నది. వీటిని పునరుద్ధరించవలసిన బాధ్యత కూడా మనపైన ఉన్నది-

తరువాత శ్రీ రాజా రాంచాన్ గారు మాట్లాడుతూ సాహిత్యానికి మానవత్వ విలువలు ముఖ్యమన్నారు. కొందరు భావివిప్లవాలు కొని తృప్తి పడితే మరికొందరు కథాన్ని తలంచుకుంటే ఇంకా కొందరు ప్రస్తుతం లోనే తృప్తిపడతారు. అయితే యీ మూడింటినీ అవలంబన చేసుకుంటే సరియైన సాహిత్యసృష్టి జరుగుతుందన్నారాయన.

చర్చకు శ్రీ కాళోజీ సమాధానమిచ్చిన తరువాత తమ అధ్యక్షోపన్యాసంలో శ్రీ తుండి జగన్నాథంగారు "రచయిత ఇలా చేయాలి, అలా చేయాలి అని అనుశాసనం చేయడం చాలాతప్పు. స్వేచ్ఛలేని వాతావరణములో ఉత్తమసాహిత్యంసృష్టి కాదు. కనుక తనభావాన్ని వ్యక్తపరిచేందుకు రచయితకు నిర్బంధముయిన స్వేచ్ఛ కావాలి ఆ స్వేచ్ఛ కొరకే రచయితలందరూ నిర్విరామ కృషి చేయాలి" అని ఉద్బోధించారు-

---

బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థికస్థితి

1956 లో గడించిన లాభం

హైదరాబాద్, జనవరి 13

1956 డిసెంబర్ 31 వ తేదీతో అంతమైన సంవత్సరంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా గడించిన లాభం పూర్వపు మొత్తం రు. 1326630 3-5 కలుపుకొని రు. 10529924 7-2 ఉందని ఇన్కమ్‌టాక్సు సూపర్ టాక్సుకు రు. 28 లక్షలు పోగా 1956 జూన్ నెలఖరుతో అంతమైనఆర్థ సంవత్సరానికి ఇక్విటీ షేర్ టాక్సు లేకుండా ఆరుశాతముచొప్పున డివిడెండ్ ఇవ్వబడినది దీనికై రు. 15 లక్షలు పోగా మిగులు మొత్తం రు 6229924-7-2 తదనంతర సంవత్సరానికై బ్యాంక్ డైరెక్టర్లు మొత్తం డివిడెండ్ 16 శాతము ఇవ్వదలుస్తున్నారు. బ్యాంకు రిజర్వ్‌ఫండ్ రు. 8 లక్షలు బ్యాంకు స్టాఫ్‌కు బోనస్‌గా ఇచ్చే రు. 2929924 7-2 పోగా మిగులు మొత్తం రు. 10529924-7-2 ఉండగలదు.

మిస్టర్ ఇతాలో వయత్రా

ఇటలీప్రముఖ రచయిత జర్నలిస్టు

హైదరాబాదు, జనవరి 12

మిస్టర్ ఇతాలో వయత్రా, ప్రఖ్యాత ఇటలీదేశపు రచయిత, జర్నలిస్టు నిన్న హైదరాబాదు సందర్శనార్థం విచ్చేసారు: భారతదేశం వివిధరంగాలలో సాధించిన అభివృద్ధిని కనులారగాంచడానికే తాను భారతదేశములోని ప్రముఖ స్థలాలను సందర్శిస్తున్నానని శ్రీ వయత్రా అన్నారు.

తరోజుమధ్యాహ్నం మద్రాసునకు బయల్దేరి వెళ్ళారు. అక్కడ ఒకటి రెండురోజులున్న తర్వాత మధురకు ప్రయాణము చేస్తారట. కనుక తన దేశాన్ని కొంత అర్థంకునేటా సామాన్య మానవులకు తనతో తీసుకపోవలసినవాడ్గా అనదిపైనవి [illegible] ఇంకా [illegible] ఉన్న తరోజున [illegible] చూచి ఆనందన పడనివాడు రచయిత కూడా శ్రీవయత్రా [illegible] అన్నారు-

---

యిల్లెందు నియోజకవర్గం

శ్రీ వెంకటప్పయ్య పర్యటన

యిల్లెందు, జనవరి 12

ఖమ్మంజిల్లా యిల్లెందు ద్విసభ్య అసెంబ్లీ నియోజకవర్గం జనరల్ సీటుకు కాంగ్రెసు అభ్యర్థిగా నిలుచుమిందబడిన శ్రీ టి- వెంకటప్పయ్య బి- ఏ, యల్- యల్. బి. గారు, యిల్లెందు నియోజకవర్గంలోని బూర్గంపాడు తాలూకాలోని గ్రామాలలో పర్యటించారు- బూర్గంపాడు తాలూకా కాంగ్రెసు కార్యదర్శి, బూర్గంపాడు, కాలువపుర, కొంతాయగూడెం, సుయ్యనరం గ్రామాదులలో పర్యటించిన సందర్భంలో పై గ్రామ కాంగ్రెసు కమిటీ సభ్యులు, ప్రజలు వారికి ఘనమయిన స్వాగతమిచ్చారు- శ్రీ వెంకటప్పయ్యగారు బూర్గంపాడు తాలూకా కాంగ్రెసు ప్రధానకార్యదర్శి తాలూకా కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ చెన్నారెడ్డిగార్లు కూడా ఉన్నారు. పై గ్రామాదులలో ప్రజలు శ్రీ వెంకటప్పయ్యగారిని తమ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థిగా నిలవటం తమకు ఎంతో సంతోషకరంగా ఉన్నదని తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

ఖమ్మంజిల్లా యిల్లెందు నియోజకవర్గం రిజర్వ్‌డ్ సీటుకు కాంగ్రెసు అభ్యర్థిగానియమించబడిన శ్రీదొడ్డా నరసయ్యగారు పైనియోజకవర్గం గుండాల ఫిర్కాలో పర్యటించి కాంగ్రెస్ సంస్థను గురించి ప్రబోధించారు. ఈ హల్కాలో అనేకగ్రామాలలో హరిజనజాతి ప్రజలను కలుసుకొన్నారు. ఈ నియోజక వర్గంలో కాంగ్రెసుకే బలపరచగలమని ప్రజలు వాగ్దానం చేశారని తెలుస్తున్నది.

మంత్రుల పర్యటన

ఖమ్మంజిల్లా యిల్లెందు నియోజకవర్గంలో రానున్న జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ పక్ష పక్షాన ఎన్నికల ప్రచార కార్యక్రమములో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్ హెల్త్ మంత్రి శ్రీ చెలువాడి గోపాలరెడ్డి బలిదుత్ శాఖా మంత్రి శ్రీ జె. వి. వరసింగరావు, కార్మిక మంత్రి శ్రీ వల్లూరి బసవరాజు, ఆబ్కారీమంత్రి శ్రీ యం. నరసింహరావుగార్లు పర్యటించగలరని తెలుస్తున్నది. యిల్లెందు నియోజకవర్గంలో అన్నదే కాంగ్రెసుప్రచారం ప్రారంభమై గ్రామగ్రామంలో కాంగ్రెసు పక్షాన కార్యకర్తలను మీ కరించనని ప్రారంభించారు.

బలపాల గ్రామంలో భూదానసాహిత్య ప్రదర్శనం

హైదరాబాదు, జనవరి 13

మానుకోట తా॥ బలపాలగ్రామములో డెవలప్‌మెంట్ ఉద్యోగులు ఏర్పాటుచేసిన ప్రదర్శనలో భూదాన సాహిత్య ప్రదర్శనశాలను కూడా డా॥ వి- గోపాలరావుగారు ఏర్పాటు చేసినారు.

ఇంతవరకు మానుకోట తా॥ లో ఒక వెయ్యి రెండువందల ముప్పదిరు ఎకరాల భూమికి రాజీనామాలు వచ్చినవి. వందబడినభూమి సుమారు 5 వందల ఎకరాలు.

వల్లాడు తాలూకా అర్చక మహాసభ

గురజాల, జన 13

గుంటూరు జిల్లా వల్లాడు తాలూకా అర్చక మహాసభ 8-1-57 తేది సాయంత్రము 2 గంటలకు గురజాలలో శ్రీ సీతారామస్వామి వారి దేవాలయములో వడ్డమాను వరదాచార్యులగారి అధ్యక్షతన సమావేశమై తమనువవారిని కార్యవర్గసభ్యులుగా ఏకగ్రీవముగా నెన్నుకొనినది. తమధికు 60మంది హాజరైరి.

శెట్లంకొండ వెంకటప్పయ్య ప్రధాన దేశాలు, వడ్డమాను వరదాచార్యులు సహకారి దేశాలు, వడ్డమాను వెంకటనరసింహాచారి సెక్రటరీ, చందలూరి భరద్వాజ శంకరయ్య జాయింటు సెక్రటరీ. కోశాధికారి:

సభ్యులు:- పూరిమెట నారాయణాచార్యులు, కోనూరి వెంకటనరసింహాచార్యులు, గౌరవపురిపర్యయ్య, కోదాట అప్పయ్య, వడ్డభాస్కరం వెంకటాచార్యులు, బిట్టాల నరసింహయ్య, కొండవీటి సీతారామాచార్యులు, వెల్లటూరి పుల్లయ్య: వేదాంతం అనంతాచార్యులు.

కథానిక:-

రామయ్య ఆశాభంగం

—కలవకొలను వివేకానందం

ఏలూరులో వేణుగోపాలస్వామి ఆలయంలో రామయ్య నివాసం ఆయన ఆలయంలో అర్చకత్వంతో పాటు పౌరోహిత్యం కూడా చేస్తూ ఉంటారు- పెళ్ళాం పిల్లలు గంపెడు సంసారం భుక్తి గడవటమే కష్టంగా ఉండేది ఆయనకి. మధ్యాహ్నం పురాణం చెప్పేవారు- ఇరుగు పొరుగు అమ్మలక్కలు వచ్చి వినే వారు- ఎవరికి తోచినట్లు వారు అణా అర్థణా కానీ ఇస్తూ ఉండేవారు- ఆయనకి కాలం వెళ్ళబుచ్చటానికి వీలుగా ఉండేది-

ఆలయానికి దగ్గరగానే కొన్ని కమ్మవారి ఇళ్ళు ఉన్నవి- అక్కడ ఒక ఇంట్లో క్రొత్తగా రమణమ్మ దిగింది- ఆమె స్వగ్రామం దగ్గరలోనే ఉన్న మొండూరు - కొడుకు వెంకయ్య మెట్రిక్యులేషన్ ప్యాసు కాగానే ఆమె భర్త గతించాడు- వెంకయ్యకు వ్యవసాయంలో అభిరుచి లేకపోవడంవల్ల ఏలూరులో కాలూకా ఆఫీసులో గుమాస్తాగా చేరాడు- ఒక్కడే కొడుకు అవటం వల్ల భూములన్ని కౌలుకిచ్చి రమణమ్మ ఏలూరులోనే కాపురముండి- తడికెలపూడి తమ్ముడి కూతురు లక్ష్మిని కోడలుగా చేసుకుంది-ఇంటి పెత్తనం అంతా కోడలుకి అప్పచెప్పి తనురుద్రాక్షలు జపిస్తూ కూర్చుంది-

లక్ష్మి పనులనాలుగేళ్ళ బాలికబాల్లో ఉల్లోయే నాలుగో తరగతి దాకా చదువుకుంది కొంచెం మతిమరుపు ఎక్కువ- వంట ఇంటి పనులు పులుపేయటం మరచిపోయి వాకిట్లోకివచ్చి ఆటుఇటు చూసేది- కాస్త అత్తగారు వేణుగోపాలయం చేపు వెళ్ళగానే తలుపులు వేసి మంచం మీద పడుకు బాల్చేది-

లక్ష్మి తరగతిలో గమనక్రమని ఒక నల్లపిల్లి ఇంటిలోకి రాకుండా మొదలు పెట్టింది- నలిగిన్న ఉట్టిమీద పెట్టకుండా మరచిపోతే నియ్యి కాస్తా నాకేసేది- మొండూరినుంచి రోజు పాలు వచ్చేవి. పాలు కాచి పొయ్యిమీద నుంచి దించి చల్లార్చిన తరువాత ఉట్టిమీద పెట్టుదామనుకొని భర్త పిలుస్తే లోపలకు వెళ్ళేది- తీరా తిరిగి వచ్చేసరికి

రు.5/12/-కు
గడియారం

పరిమితము, మన్నిక గలిగి 20 ఏండ్ల వ్యారంటీతో బంగారు కేసులో 16 జ్యాయల్స్ గల రిస్టువాచి మీకు కావలిస్తే, వెంటనే వ్రాయండి:
పోస్టేజి రు. 1-2-0 అదనం
Swiss Watch Supplies
(G pH) Faridabad City.

నవీన రకముల అందమైన చీరలు
పైషన్స్
పార్కులేన్ (ఫోన్: 6258) సికింద్రాబాద్
FASHIONS PARK LANE SEC'BAD PHONE: 6258

వర్షించండి:-
ఎగ్జిబిషనులో అజంతా గేటువద్దగల మాపాపులు

జగదీశ్ ఫిలిం వారి
తసిల్దార్
(తెలుగు)
తా॥ భానుమతి, కమలాకోట్నిస్, వై. వి. రావు,
సి. హెచ్. నారాయణరావు, శాకినాడరాజరత్నం.
దర్శకుడు: వై. వి. రావు.
14, 15 తేదీల్లో మ్యాటినీలు
ఆటలవేళలు: 3-00, 6-00, 9-30 గం॥
రీగల్ హైద్రాబాద్.
శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ వారి విడుదల.

10 వ మహత్తర సంయుక్త వారము
సంక్రాంతి పండుగ సందర్భమున మా ప్రేక్షకులకు అభిమానులకు శుభాభినందనలు.
నారాయణ్ కంపెనీ వారి
దేవత
తా॥ వైజయంతిమాల, అంజలీదేవి, జమినీ గణేశన్,
పాలస్ & అజంతా
హైద్రాబాద్. సికింద్రాబాద్.
ప్రకారం: పిక్చర్ పాలస్ నవయుగ
నిజామాబాద్. లాతూర్.
లక్ష్మి తిరందాజ్ మోహన్
నాందేడ్ షోలాపూర్ ఔరంగాబాద్.
నేడు సా॥ 3-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.
వారం చంద్రకాంత్ రాయ్‌చూర్.
జనరల్ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ రిలీజ్

నేటి రాత్రి నేటి రాత్రి
సంక్రాంతి పండుగ సందర్భమున, మాపోషకులకు, అభిమానులకు శుభాభినందనలు.
శారదా ఫిలిమ్స్ సమర్పించు
"సుల్తాన్-ఇ-ఆలం"
తా॥ చిత్ర, మహిపాల్, హీరాలాల్, మారుతి.
దర్శకత్వం:- నమూభాయ్ వకీల్. సంగీతము: యస్. మహిందర్.
రహత్ మహల్ పిక్చర్ హౌస్ క్రిష్ణ
మహీరాబాద్. సైఫాబాద్. హైద్రాబాద్.
నేడు సా॥ 3-30, గం॥ ప్రత్యేక మ్యాటినీ
Trupix జగత్ పిక్చర్స్ రిలీజ్.

భారతదేశంలో క్షయవ్యాధి నివారణ కృషి

భారతదేశంలో క్షయవ్యాధి నివారణకృషి యీ శతాబ్దారంభంలోనే ప్రారంభమయింది- క్రైస్తవ మిషనరీలు దేశంలో అక్కడ అక్కడా క్షయవ్యాధిచికిత్సా కేంద్రాలను నెలకొల్పడంతో యీ కృషి క్రమంగా అభివృద్ధిచెందజొచ్చింది.

1937 డిసెంబరులో బ్రిటిషురాజు క్షయనివారణనిధి ఏర్పాటు చేయబడింది- అప్పుడు భారతదేశంలో బ్రిటిషురాజ ప్రతినిధిగాఉన్న లిన్‌లిత్‌గో సతీమణి యీనిధికి దేశంలో కోటిరూపాయలు వసూలుచేశారు- ఆమొత్తంలో నూటికి 95 వంతుల భాగాన్ని ఆయారాష్ట్రాలకే పంపకం చేశారు- మిగిలినసొమ్మునూ, ప్రత్యేక విరాళాలనూచేర్చి 1939 ఫిబ్రవరిలో క్షయవ్యాధినివారణ భారతసంస్థను నెలకొల్పారు. ఈసంస్థకు మొదటి అధ్యక్షురాలు లేడీ లిన్‌లిత్‌గో గత తొమ్మిదినంవత్సరాలనుంచీ యీ సంస్థకు కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీమతి రాజకుమారి అమృత్‌కౌర్ అధ్యక్షురాలుగాఉన్నారు.

గణనీయమైన పాత్ర

దేశంలోని ఇతర ఆరోగ్యసంఘాల సహకారంతో యీసంస్థ శాస్త్రీయ పద్ధతులలోసాగించిన క్షయనివారణ కృషి ఎంతోగణనీయమైనది- క్షయవ్యాధి నివారణకు ప్రచారంచేయడమేకాకుండా, యీసంస గతంలో అనేకమందివైద్యులనూ, సాంఘిక కార్యకర్తలనూ, ఆరోగ్యపరిశీలకులనూ తర్ఫీదుచేసింది- ఈ సంస్థ ఏటేటా క్షయవ్యాధికార్యకర్తల సమావేశాన్నొకదానిని ఏర్పాటు చేస్తోంది. ఈ సంస్థ సిఫారుసుతో, భారతదేశంలోని ఆరు విశ్వవిద్యాలయాలలో క్షయవ్యాధి నివారణ శాస్త్రంలో పోస్టు-గ్రాడ్యుయేటు డిప్లొమాతరగతులు ఏర్పాటుచేయబడ్డాయి- క్షయవ్యాధి నివారణ కృషిలో పాల్గొనేనిమిత్తంకి శిక్షణ గరిపేందుకుగాను యీసంస్థ దేశీయ వద్ద న్యూఢిల్లీ క్షయవ్యాధిచికిత్సా కేంద్రాన్ని, సిమ్లాకు సమీపాన కశౌలీవద్ద లేడీలిన్‌లిత్‌గో క్షయవ్యాధి నికిత్సాశాలనూ నెలకొల్పింది.

ఢిల్లీ చికిత్సాకేంద్రాన్ని యిటీవల శిక్షణప్రదర్శనకేంద్రంగా అభివృద్ధిచేశారు. ప్రభుత్వసహాయంతో యీసంస్థ ఢిల్లీకినమీపాన మెహర్‌ఔలీ వద్ద ఒకఆసుపత్రినికూడా నిర్మించింది. ఈఆసుపత్రిలో ఇప్పుడు 250 మంచాలుఉన్నాయి. వీటిలో 50 మంచాలు క్షయ వ్యాధిగ్రస్తులైన బాలలకు ప్రత్యేకించబడ్డాయి.

ఈసంస్థ ప్రత్యేకనిధికి సేకరించబడినధనంతో యీసంస 410 మాజీ సైనికులను యీవ్యాధి బారినుంచి కాపాడింది- క్షయవ్యాధి నివారణకు స్ట్రెప్టోమైసిన్, పి-ఎ-ఎస్, ఐసోనియాజిడ్‌వంటి ప్రత్యేక ఔషధాలను ఎలావాడాలో రాష్ట్రప్రభుత్వాలకూ, ఇతర ఆరోగ్యసేవాసంఘాలకూ సలహాలిచ్చింది- ఈ రోగం కుదిరి, ఆరోగ్యవంతులైనవారికి తిరిగి ఉపాధికల్పించడానికి యీసంస్థతీసుకుంటున్నచర్యలు ఫలిస్తున్నాయి- ప్రభుత్వమూ, వ్యాపారసంస్థలూ కూడా యీవిషయంలో యీ సంస్థతో సహకరిస్తున్నాయి.

టి. బి. సీళ్ళఉద్యమం.

ఈసంస్థ 1950 లో టి- బి- సీళ్ళ విక్రయోద్యమాన్ని ప్రారంభించింది. ఈఉద్యమం ప్రతీఏడాదీ మహాత్మా గాంధీ జన్మదినంనాడు అంటే అక్టోబరు రెండవతేదీనప్రారంభమై రిపబ్లిక్ దినోత్సవంనాడు అంటే జనవరి 26 వ తేదీన సమాప్తమవుతుంది- గతంలో నిర్వహింపబడిన ఆరుఉద్యమాలవల్ల యీసంస్థకు నలభైలక్షల రూపాయల ఆదాయం వచ్చింది- ఈసొమ్ములను రాష్ట్రసంఘాలు క్షయవ్యాధినివారణ కృషికి వినియోగిస్తున్నాయి.

వివిధ ఉపసంఘాలు

క్షయవ్యాధినివారణ భారతసంస్థకు వివిధసంఘాలూ, ఉపసంఘాలూ సహాయపడుతున్నాయి. ఈ సంఘాలలో ప్రముఖసాంఘిక సేవకులూ, ఉన్నతప్రభుత్వోద్యోగులూ సభ్యులుగాఉన్నారు. కేంద్రసంఘమే వీటికి పాలకసంఘం- ఈసంస్థ తనఅధికారాలను వివిధ ఉపసంఘాలకు దత్తంచేసింది- వీటిలో ప్రధానమైనవి- కార్యనిర్వాహకఉపసంఘం ఆర్థికవ్యవహారఉపసంఘం. కార్యనిర్వాహకఉపసంఘం, తరచు సమావేశమై యీసంస్థ ప్రధానకార్యకలాపాలను సమీక్షిస్తుంది- ఇక, ఆర్థిక వ్యవహార ఉపసంఘం యీసంస్థ బడ్జెటునూ తయారుచేసి, ఆర్థిక వ్యవహారాలనుగురించి సలహాలనిస్తుంది- విద్యాసంస్థలను నెలకొల్పడంలోనూ, నిబ్బందికి శిక్షణసౌకర్యాలు కల్పించడంలోనూ, అంటీబయాటిక్కుల వాడకంలోనూ, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడంలోనూ, ప్రభుత్వాలకూ, వివిధ సేవాసంఘాలకు సాంకేతికవ్యవహార ఉపసంఘం సలహాలిస్తుంది. భారతదేశంలో క్షయవ్యాధినివారణ కృషి సంక్షిప్తచరిత్రను రచించడానికిగాను యీసంస్థ ఒక ప్రత్యేకఉపసంఘాన్ని నియమించింది.

త్రైమాసిక పత్రిక

ఈసంస్థ "ఇండియన్ జర్నల్ ఆఫ్ ట్యూబర్‌క్యులోసిస్" అనే త్రైమాసికపత్రికను ప్రచురిస్తోంది- క్షయవ్యాధి చికిత్సారంగంలో పని చేసే ప్రముఖకార్యకర్తలు రచించిన వ్యాసాలు యీపత్రికలో ప్రచురించబడుతూఉంటాయి- భారత ప్రభుత్వానికిచెందిన క్షయచికిత్సా వ్యవహార సలహాదారు డాక్టర్ పి-వి-బెంజమిన్ యీపత్రికకుసంపాదకులు. కలకత్తాలోని ప్రభుత్వ వైద్యకళాశాల ఆచార్యుడు డాక్టర్ పి-కె-సేన్, కశౌలీలోనిలేడీ లిన్‌లిత్‌గో క్షయచికిత్సాకేంద్రం సూపరింటెండెంటు, డాక్టర్ టి-జి- జోసెఫ్‌లు యీపత్రికకు సహ సంపాదకులు.

అంతర్జాతీయసంస్థకు అనుబంధం

క్షయవ్యాధినివారణ భారతసంస్థ అంతర్జాతీయ క్షయవ్యాధి నివారణ సంస్థకు అనుబంధించబడింది. అంతర్జాతియసంస్థలో 5 గురు భారతీయులు సలహాసభ్యులుగానూ, 160 మందికిపైగా భారతీయులు సాధారణసభ్యులుగానూ ఉన్నారు- ఈ సంస్థకు ప్రస్తుతం డాక్టర్ పి-వి-బెంజమిన్ అధ్యక్షుడు- భారతదేశంలో యీనెల 7 వ తేదీనుంచి 11 వ తేదీవరకూజరిగే అంతర్జాతీయ క్షయవ్యాధి చికిత్సానిపుణుల 14 వ మహాసభకుకూడా యీయనే అధ్యక్షుడు. ఈ మహాసభకు అన్నివిధాల్లనూ భారతసంస్థే దేస్తోంది. కేంద్ర ఆరోగ్యశాఖామంత్రిణి, శ్రీమతి రాజకుమారి అమృత్‌కౌర్ యీసంస్థకు గౌరవఅధ్యక్షులు- ఈసంస్థకు ప్రపంచంలో అన్నిదేశాలజాతీయ క్షయవ్యాధి నివారణ సంస్థలతోనూ సంబంధాలున్నాయి.

సేవా కార్యక్రమం

క్షయవ్యాధిగ్రస్తులకు ఉచితంగా చికిత్సాసౌకర్యాలుకల్పించి, వారు కోలుకున్న తరువాత వారికిఉపాధి సౌకర్యాలు కల్పించగలిగినప్పుడే యీసంస్థ సమగ్రంగా తనకార్యక్రమాన్ని నిర్వహించినట్లుఅవుతుంది కుటుంబపోషకుడే క్షయ వ్యాధిగ్రస్తుడై మంచంపట్టినప్పుడు, ఆయన కుటుంబాన్ని పోషించడానికి కొంత సొమ్మును కేటాయించవలసిఉందని యీసంస్థ గుర్తించింది- క్షయవ్యాధి నివారణ కృషిని సంతృప్తికరంగా నిర్వహించడానికి అర్హులైనసిబ్బందిని తర్ఫీదుచేయవలసిన అవశ్యకతను కూడా యీసంస్థ గుర్తించింది- ప్రచారంచేయడంద్వారా యీసంస్థ కృషికి, ప్రజాసహకారాన్ని సేకరించడానికి యీసంస సమకట్టింది.

ఈక్రిందివిధాలుగా క్షయవ్యాధి నివారణరంగంలో, భావికార్యక్రమం నిర్వహించబడనున్నది.

1 బి.సి.జి. టీకాలఉద్యమాన్ని తీవ్రతరంగాఅమలుజరపడం; ద్వితీయ ప్రణాళికాకాలంలో భారీఎత్తున యీఉద్యమాన్ని నిర్వహించి, పూర్తి చేయడం.

2. ఇప్పుడుఉన్న 100 క్షయవ్యాధిచికిత్సా కేంద్రాలను విస్తృతం చేయడం- దేశంలోప్రతిజిల్లాలోనూ, ప్రతిపట్టణంలోనూ కనీసం ఒకటి అయినాఉండేటట్లు 200 కొత్త చికిత్సశాలలను నెలకొల్పడం.

3. ప్రత్యేకచికిత్సకు ఆసుపత్రులలో కనీసం 10 వేల మంచాలను ఏర్పాటుచేయడం.

4. ఈ వ్యాధినుంచి కోలుకున్న ఆరోగ్యవంతులైనవారికి ఉపాధి కల్పించడానికి వృత్తి కేంద్రాలు నెలకొల్పడం.

హైస్కూళ్లలో హిందీ

హైదరాబాదు, జనవరి 13

ది- 9- 1- 1957 బుధవారం సాయంత్రం 5 గంటలకు హిందీ ప్రచార సంఘ కార్యాలయములో సంఘ కార్యనిర్వాహక సమితి సమావేశము జరిగినది. సంఘాధ్యక్షులు శ్రీ స్వామీ రామానంద తీర్థగారు అధ్యక్షత వహించిరి. హిందీ ఉపాధ్యాయుల చేతనములు, హైస్కూళ్లలో హిందీ పీరియడులు, హిందీ ఉపాధ్యాయుల నియుక్తి మొదలగు విషయములను గూర్చి ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖా మంత్రిగారికి కలతర విద్యాశాఖాధి కారులకు మెమోరాండము సమర్పించుటకు గాను ఈ క్రింది సభ్యులతో ఒక ఉప సమితి ఏర్పరచ బడినది.

శ్రీ స్వామీ రామానందతీర్థగారు, శ్రీ డాక్టరు జి.ఎస్- మేల్కోటే, శ్రీ పల్లెర్ల హనుమంతరావు, శ్రీ ఆర్. ఎం- జోషీ, శ్రీ యస్.వి. శివరామశర్మ, శ్రీపేమూరి ఆంజనేయశర్మ.

కొయ్య నగిషీ వస్తువుల తయారీ

భారత ప్రభుత్వ ధన సహాయం

న్యూఢిల్లీ, జన 13

ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో పాలబట్టి అనే ఒక రకం తేలిక కర్రతో తయారయ్యే చెంచాలు, పోర్కులు, కప్పులు, సానర్ల పరిశ్రమకు సంబంధించిన కార్మికులకుగాను ఉదయగిరిలో సహకార సంఘం నెలకొల్పడానికి భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ 7,350 రూపాయలను ఋణాలు, గ్రాంటుల రూపంలో మంజూరు చేసింది. ఆపరిశ్రమ ద్వారా తయారయ్యే వస్తువులకు క్రయ విక్రయ సౌకర్యాలు కల్పించడానికి ఏర్పాట్లు చేయబడతాయి.

జనాభా వ్యవహారాలలో ఉన్నత విద్య

న్యూఢిల్లీ, జనవరి 13

జనాభా వ్యవహారాలలో పోస్టు డాక్టరేటు విద్యాభ్యాసానికి న్యూయార్కులోని జనాభా వ్యవహారాల సంస్థ కొన్ని స్థానాలో పిల్లలు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన ఇతర వివరాలనూ, దరఖాస్తు ఫారాలనూ, కార్యదర్శి, భారత ప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వ శాఖ, నార్త్ బ్లాక్, సెంట్రల్ సెక్రటేరియట్, న్యూఢిల్లీ" అనే చిరునామాకు వ్రాసి తెలుసుకోవచ్చును. అభ్యర్థులు తమ దరఖాస్తులను 1957 జనవరి 20 వ తేదీలోగా అందేటట్లు తమ రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలి.

హైద్రాబాదు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు ఎన్- నరోత్తమరెడ్డి, ఇరిగేషన్ మరియు విద్యుచ్ఛక్తి మంత్రి. కె- వి- నరసింగరావుగారు జనవరి 16 వనంగా రెడ్డిబాస్టు కారు. అక్కడ పగలు 3 గంటలకు జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. అదేరోజు మెదక్‌కు వెళ్ళి కార్యకర్తల సమావేశంలో రాత్రి 8 గంటలకు ప్రసంగించి అదేరోజు రాత్రి హైదరాబాదు నగరానికి రాగలరు.

క్రీడారంగం

కన్నమహల్ హైద్రాబాద్ అథెలిటిక్ అసోసియేషన్ప్లేగ్రౌండ్స్‌లో 18, 19, తేదీలందు మాధ్యమిక మరియు ప్రాథమిక పాఠశాలల విభాగపు వార్షిక అథ్లెటిక్ ఆటలపోటీలు జరిగింది.

... ...

హుసేనీఆలమ్‌లోని యంగ్ స్టార్స్ క్లబ్ కోర్టులో 13 వ తేదీ సాయంత్రం 4 గంటలకు యంగ్-స్టార్స్, హైద్రాబాద్ టైల్స్ టైటిల్స్ జి. ఎస్ షీల్డు బహుమతి పంపకం జరుగుతుంది.

... ...

మాజీసైనికుల సైకిల్‌పోలో టీము రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా ఢిల్లీలోజరిగిన రిపబ్లిక్‌డే సైకిల్‌పోలో టోర్నమెంట్‌లో పాల్గొనడానికి ఢిల్లీకి వెళ్ళినది. ఈ టీము మేనేజర్ కెప్టెన్ అబ్దుల్ హమీద్ ఖాన్.

తిలసంక్రాంతి సందర్భంగా 14వ తేదీన అన్ని దుకాణాలు వ్యాపార సంస్థలవారు సెలవు ఇవ్వాలనీ లేనిచో పెట్టరీత్యా చర్య తీసుకొన బడగలదని అధికారికంగా తెలుపబడినది.

బేగంపేటలోని శ్రీ అంతు బంగ్లాలో కెప్టెన్ మంత్రి చెజబాడ గోపాలరెడ్డి 10 వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రాంతీయ ఖాదీ మరియు గ్రామోద్యోగ విద్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తారు.

వాణిజ్యవ్యాపారులు
గుబ్బాబుచ్చయ్యగారి
వెంకటేశం కలియాణ్ ఏజంటు
టెలిఫోన్ నం. 4941
(కల్తీలు కేట్లు)
హైద్రాబాద్, 13-1-1957
12॥ శేర్ల పల్లా ఇక్కడికి

దొడ్డు తియ్యం	52-0-0	53-8-0
సంబల్లు కా॥	54-0-0	55-8-0
బంధ్లు పా॥		
సాంబర్లు కా॥	57-8-0	59-0-0
సాంబర్లు పా॥	68-0-0	74-0-0
సూకలు	35-0-0	42-0-0
వరంగల్ సాంబా॥	74-0-0	76-0-0
వరంగల్ సాంబ॥ కా॥		59-8-0
కందులు పెద్దవి	42-9-0	44-8-0
కందులుతిన్నవి	38-8-0	40-0-0
మినుములు	57-0-0	58-8-0
పెసరలు	45-0-0	46-0-0
శెనగలు	29-0-0	37-0-0
తెల్లజొన్నలు	40-0-0	52-0-0
పచ్చజొన్నలు	40-0-0	42-0-0
మిరపకాయలు	95-0-0	140-0-0
ఉసుళ్ళు	56-0-0	70-0-0
పెసర్లు		46-0-0
తల్లిగడ్డ కొత్తది	20-0-0	30-0-0
తల్లిగడ్డ పాతది		
చింతపండు కొత్తది	40-0-0	60-0-0
యెర్రనువ్వులు		103-0-0
తెల్లనువ్వులు	100-0-0	125-0-0
ఇలాతిరలుకుచి॥ (నం॥ 1.3)		56-0-0
బోధనశక్కరి (నం॥ 1.3)		91-0-0
పెద్దకండిపప్పు		56-0-0
చిన్నకండిపప్పు	56-0-0	56-8-0
శనగపప్పు	50-0-0	52-0-0
పెసరపప్పు	61-0-0	64-0-0
మినుపపప్పు	76-0-0	79-0-0
అంకపిండి		50-0-0
బొబ్బెర్లు		38-8-0
నద్దలు	42-0-0	44-0-0
పులుపలు		20-7-0
ఆముదాలు		78-4-0
12 శేర్ల పుణుము		
అల్లం		38-0
తెల్లగడ్డ	7-8-0	8-0-0
పసుపు-నూనె		16-0-0
పసుపు గడ్డ		3-4-0
40 శేర్ల పుణుము		
నెయ్యి	120-0-0	130-0-0

ఈ బజారం యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

నేటి రాత్రి నేటి రాత్రి
6 వ మహత్తర వారము
సంక్రాంతి పండుగ సందర్భమున మా అభిమానులకు ప్రేక్షకులకు శుభాభినందనలు.
ఆనుక్షణము, ఆనందమే గొప్ప సంఘటనలు, సాహసం శృంగారం సంగీతం, నృత్యములు గల చిత్రం.
క్రిష్ణా పిక్చర్స్
"సాహస-వీరుడు"
(తెలుగు)



తారాగణం:- భానుమతి, ఎమ్. జి. రామ్‌చంద్రన్, పద్మిని, లలిత, రాగిని, యన్. యన్. కృష్ణ.
రాజేశ్వర్ కమల్ లక్ష్మి
సికింద్రాబాద్. హైద్రాబాద్. వరంగల్.
(నూతన మేనేజిమెంట్ ఆధ్వర్యమున)
నేడు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.
TRUPIX) ఫ్రమియా విడుదల.

8 వ గొప్పసంయుక్త వారము
సంక్రాంతి పండుగ సందర్భమున మా అభిమానులకు శుభాభినందనలు అందజేయుచున్నాము.
ఇటువంటి చిత్రమత్యరగా వచ్చునని అందరూ అంగీకరిస్తూన్నారు ఇది తమ చిత్రమని.
ఆనందదాయకమైన కుటుంబ చిత్రము
లలితా ఫిలిమ్స్ వారి
చరణదాసి
(తెలుగు)

తారాగణం:- అంజలీదేవి, సావిత్రి, నాగేశ్వరరావు, ఎస్. వి. రామారావు, రేలంగి, ఎన్. వి. రంగారావు,
సాగర్ మినర్వా
హైద్రాబాద్ సికింద్రాబాద్.
రేపు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.
Trupix ఫ్రమియా విడుదల

నౌనెహాల్ లైట్ టిరప్

పిల్లలు పుట్టిన 2 రోజులలో ఉపయోగింపదును.

- మలబద్ధం
- అజీర్ణం
- ఆకలిలేమి
- నీరసము
- కండ్లకలక
- పుండ్లు పడుట
- చర్మరోగములు
- పెరుగుట
- పుళుకులు
- నోరు వచ్చుట
- సొట్టకారుట
- దాహం

నౌనెహాల్ చేబీటానిక్

పిల్లలు పెద్దలు రోగాలలో ఉపయోగింపదును.

- శారీరక బలహీనత్వం
- బాలక్షయ
- ఏకముఖవాతపుబడుట
- వాతపు వాయువు
- రోగానివారణా నంతర దౌర్బల్యం
- గజ్జి
- జొళ్లువాపును
- నోరువచ్చుట
- పడిశము-చలి

Naunehal

అమ్మకాలు అండ్ కంపెనీ

హామ్ దర్జ

జనవరి 18 తేది శుక్రవారము నుండి

గొప్ప విడుదల.

కుటుంబములకు అత్యుత్తమ చిత్రము.

నేషనల్ పిక్చర్స్ సమర్పించు

"పరాశక్తి"

[తెలుగు]

తారలు: శివాజీగణేశన్, జూ. శ్రీరంజని, రాజసులోచన, లంకా సత్యం, బాపినీడు, సుబ్బారావు, పండరీబాయ్.

సంభాషణలు: బాలగుమ్మడి పద్మరాజు.

దర్శకత్వం: కృష్ణపంజు. పాటలు: సముద్రాల.

ఏ. వి. యమ్. స్టూడియో.

ఒకే పర్యాయము:

ప్యారడైజ్ & కమల్

సికింద్రాబాద్. హైద్రాబాద్.

చౌదరి వరంగల్. కృష్ణ నల్గొండ.

Trupix కర్నాటక్ ఫిల్మ్స్ విడుదల.

తేదీకై నిరీక్షించండి.

అన్ని యీ చిత్రములో నున్నవి. వినోద వంతమైన మహోజ్వల చిత్రము.

దీప్ & ప్రదీప్ ప్రొడక్షన్స్ వారి

"ఏక్ ఝలక్"

తారాగణం: ప్రదీప్‌కుమార్, వైజయంతిమాల, అనితగుహ, రాజేంద్రకుమార్, లలితాపవార్, ప్రాణ్, ఓంప్రకాశ్.

సంగీతము: హేమంత్ కుమార్.

ప్రభాత్ & అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

గిరి ఫిల్మ్స్ కార్పొరేషను రిలీజ్.

పోలీసు కంట్రోల్ రూమ్ విధుల మాక్ నిర్వహణ

శ్రీ గోపాలరెడ్డిగారి పర్యవేక్షణ

హైద్రాబాద్, జన 13

ఆంధ్రప్రదేశ్ హోంశాఖమంత్రి శ్రీ వెజవాడగోపాలరెడ్డిగారున్న జనవరి 18 న ఉద్యాన వనంవద్దనున్న 'పోలీసు కంట్రోలు రూమ్' ను సందర్శించి దాని నిర్వహణ వ్యవహారాలను తెలుసుకొనుటకు ఒక మాక్ (కవటు) విధ్వంసం ఏర్పాటు చేయబడింది.

హోం శాఖ మంత్రిని పోలీసు ఐ-జి-పి-, డి ప్యూటీ ఐ-జి-పి- లు ఆహ్వానించారు.

'పోలీసు కంట్రోల్ రూమ్' నిర్వహించగల విధులలో ఒక దానిని అంతముగా తీసుకొని తత్సంబంధ్యస్థ పరిశీలనకు ఆబిడ్సులోగల ఒక బ్యాంక్‌పై కవటలూటీ జరిగినట్లు రూపొందించుకొని నగరంలోగల అన్ని పోలీసు స్టేషన్‌లను వైర్‌లెస్ వ్యాన్లను సంసిద్ధంగా ఉండునట్లు ఆజ్ఞాపించారు. పోలీసు ఉద్యోగులు అనుకున్న ప్రకారం ఒక చిలిపి దొంగతనం ఆబిడ్సులో గల ఒకానొక బ్యాంక్‌లో జరిగినట్లు ఆరోపించుకొని పోలీసు కంట్రోలు రూమ్ నుండి ఒక కవటు వర్తమానం నగరంలోగల అన్ని పోలీసు స్టేషన్ లకూ, వైర్‌లెస్ వ్యాన్‌లకు అందించారు. తక్షణమే నగరపు వలయములా పోలీసుసిబ్బంది బందోబస్తు వైర్‌లెస్ వ్యాన్‌ల యుక్తంగా చేయబడినట్లు పోలీసు కంట్రోలు రూమ్‌కు వర్తమానం చేరింది. అనంతరం కొద్ది సేపట్లో ఒక పోలీసుస్టేషన్ కథనం ప్రకారం 'దొంగల మూకా' కారు తమ స్టేషన్ నుం డే వెడలిపోయినా కాము అవలేకపోయామని తెలుపుతూ ఆవారిలోగల రెండవ పోలీసు స్టేషన్‌కు ఈవిషయం తెలియజేశామని పోలీసు కంట్రోలురూమ్‌కువర్త తెలియజేసినమరుక్షణంలోనే 'దోపిడి దొంగల' కారును ముట్టడించామని మరో స్టేషన్ నుండివర్తమానం తెలియవచ్చింది.

పోలీసు కంట్రోలు రూమ్‌కు ఒక భవనం నిర్మించుటకు అనుకూలమగు స్థలమును శ్రీ గోపాలరెడ్డి సందర్శించారు. అలా నిర్మించబడు భవనానికి నగరంలోగల ముఖ్యపోలీస్ స్టేషన్‌లను డి నన్నిహిత సంబంధాలు ఏర్పరచబడ గలవనియూ, భవన నిర్మాణానికి సుమారు 2 లక్షల ధనం కావలసి ఉండుటందనీ ఐ-జి-పి- శ్రీ నంబియార్ హోం మంత్రికి తెలియజేశారు.

సిద్దిపేట రైతుల అవసరాలు

వ్యవసాయ మంత్రికి నివేదన

హైదరాబాద్, జనవరి 13

సిద్దిపేట కాంగ్రెసు ప్రతినిధులు పి. వి. రాజేశ్వరరావు కె. లింగం గుప్త నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి పి. తిమ్మారెడ్డిని కలిసి సిద్దిపేట తాలూకా రైతులకు హ్యాండిమిక్చర్‌ను ఇతర ఎరువులను సరఫరా చేయుటకై ఒక మెమొరాండాన్ని సమర్పించుకొన్నారు. మంత్రి మెమొరాండంలోని అంశాల పరిశీలించి తగు చర్యలు తీసుకొనుటకు ఆయా శాఖలను ఆదేశించారు.

అందోక మెమొరాండంలో తక్షణమే భూగర్భవిభేదాలను తొలగించుటకు రాష్ట్రప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకొనవలెనని అభ్యర్థించబడింది. రెండవదానిలో, అధ్యక్షులు, ఉపాధ్యక్షులనుత్వరలోవర్ణభేదం పాటించు ప్రాంతాలలో పర్యటించవలసిందిగా అభ్యర్థించనైనది. మూడవదానిలో అటార్నీ జనరల్ శ్రీ హార్ బర్ట్ బ్రాన్వేల్‌ను వర్ణవిభేదం విషయంలో కల శాసన వైపరీత్యాలను పరిశీలించి తొలగించవలసిందిగా అభ్యర్థించబడింది.

శ్రీనీలం వారి పర్యటన

హైదరాబాదు, జన 13

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి జనవరి 19 వ తేదీన రాత్రి) ఎక్స్‌ప్రెస్‌కు సికింద్రాబాదు నుండి బయలుదేరి కొత్తవాడ, గుంటూరు, నెల్లూరు పట్టణాలు పర్యటించి తిరిగి ఫిబ్రవరి 25వ తేదీన నగరం చేరుకోగలరని అధికార వార్తల వల్ల ఇక్కడ తెలియవస్తున్నది.

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

సంగారెడ్డి నియోజక వర్గంలో

మెదక్, జనవరి 13

రామాయంపేట, గుర్లగొండి, జహీరాబాద్, అలీపూర్, కోహీర్, భర్నాపల్లి, చీకోడ్‌తదితర గ్రామాలలో జనరల్ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ ప్రచారానికై మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి. వి. రాజేశ్వరరావు సిద్దిపేట తాలూకా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి వి. లింగయ్య, అడ్వొకేట్ యూనుఫొద్దీన్, డాక్టర్ తిరుమలయ్య, వి. విశ్వనాథం, ఎ. ముత్యంరెడ్డి, కె. లింగం గుప్త ఈ నెల 9 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు పర్యటించారు.

వీరు పలు సమావేశాల జరిపి కాంగ్రెస్ ఆదర్శాలను, ఎన్నికల ప్రణాళికను వివరించి చెప్పారు. ఈ గ్రామ ప్రజలంతా వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌ను లబరచుటకు మీహామీ ఇచ్చారు.

తల్లిని చంపిన 'సుపుత్రుడు'

కోలారుపాడో, జనవరి 13

